# నిజం చెప్పుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక




సూర్యాపేట | శుక్రవారం | 25-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:54 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఉగ్రవాదులకు కలలో కూడ ఊహించని
# శిక్ష విధిస్తాం...

- పహల్గామ్‌లో ఉగ్రవాదుల పాశవిక దాడిపై నేరుగా స్పందించిన మోదీ
- బిహార్‌లో జరిగిన ఓ ప్రజా కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- ఉగ్రవాదులను వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని తీవ్ర హెచ్చరికలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



ఏప్రిల్23,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన పాశవిక ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న శక్తులకు ఊహకు కూడా అందని రీతిలో కఠిన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బిహార్‌లో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తొలిసారిగా నేరుగా స్పందించి, కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిని కేవలం కొందరు వ్యక్తులపై జరిగిన దాడిగా కాకుండా, యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుక కుట్ర పన్నిన వారికి వారి ఊహకు కూడా అందని శిక్ష పడుతుంది. శిక్ష పడి తీరుతుంది. ఉగ్రవాదుల మిగిలిన మూలాలను కూడా మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది," అని ఆయన ఉద్ఘాటించారు. అమాయక ప్రజలను అతి కిరాతకంగా చంపిన ముష్కరులు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని శిక్షించి తీరుతామని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్ప శక్తి ఉగ్రవాదుల వెన్ను విరుస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు



## పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ
# తీవ్ర ఖండన...

- ఈ దాడి పాకిస్తాన్ ప్రేరేపిత కుట్రగా ఆరోపణ, పిరికిపంద చర్యగా అభివర్ణన
- ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు హిందువులను లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడి
- ఈ కవ్వింపు చర్య నేపథ్యంలో ప్రజలు సంయమనం, ఐక్యత పాటించాలని విజ్ఞప్తి
- అధికారిక తీర్మానం ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించిన సీడబ్ల్యూసీ

2



## హైదరాబాద్, ముంబై నగరాల్లో
# హై అలర్ట్

- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో అప్రమత్తమైన పోలీసు శాఖ
- హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత
- ముంబై, మహారాష్ట్ర తీర ప్రాంతంలోను భద్రత పెంపు

హైదరాబాద్,ఏప్రిల్24,(నిజం చెపుతాం) జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంతో పాటు దాని తీర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ దాడి అనంతరం మహారాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది.

## నేడు జమ్మూకశ్మీర్‌కు
# రాహుల్ గాంధీ..

- పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అనంతనాగ్ ఆసుపత్రిలో రాహుల్ గాంధీ పరామర్శ
- దాడి వార్త తెలిసి అమెరికా పర్యటన మధ్యలోనే ముగించుకుని రాక
- పహల్గాం ఘటనకు నిరసనగా దేశవ్యాప్త కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీలు
- 'సంవిధాన్ బచావో' కార్యక్రమం ఏప్రిల్ 27కు వాయిదా



2

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన
# అమిత్ షా, జైశంకర్

- సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు, పాక్ పౌరులకు వీసాలు నిలిపివేత
- ప్రతిగా భారత విమానాలకు పాక్ గగనతలం మూసివేత
- జీ20 దేశాల రాయబారులతో భారత విదేశాంగ శాఖ సంప్రదింపులు



న్యూఢిల్లీ,ఏప్రిల్24,(నిజం చెపుతాం) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కేంద్ర మంత్రులు అమిత్ షా, జైశంకర్ కలిశారు. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చర్యల నేపథ్యంలో రాష్ట్రపతితో భేటీ అయిన కేంద్ర మంత్రులు దేశభద్రత, పాక్ దౌత్యపరమైన చర్యలపై కీలక చర్చలు జరిపారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణ ఉగ్రదాడి ఘటన భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలను తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ దాడిలో 26 మంది అమాయక భారతీయులను ఉగ్రవాదులు బలిగొన్న ఘటనపై భారత ప్రభుత్వం అత్యంత తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌తో కీలకమైన సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు బుధవారం ప్రకటించిన కేంద్రం, పాకిస్థాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. భారత్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయాలకు పాకిస్థాన్ కూడా ప్రతిచర్యలకు దిగింది. భారత విమానాలు తమ గగనతలం గుండా ప్రయాణించకుండా నిషేధం విధించింది. ఇరు దేశాలు తీసుకుంటున్న ఈ నిర్ణయాలతో సరిహద్దుల్లోనూ, దౌత్యపరంగానూ ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన, అనంతర పరిణామాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి రాష్ట్రపతికి వివరించినట్లు తెలుస్తోంది.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా
# అసదుద్దీన్ ఒవైసీ పిలుపు

- శుక్రవారం నల్ల రిబ్బన్లతో ప్రార్థనలకు ముస్లింలకు సూచన
- ఇస్లాం శాంతికి చిహ్నం, దాడులను సహించదన్న ఒవైసీ
- రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష భేటీ
- సమావేశానికి హాజరైన ఒవైసీ, ఉగ్రవాదంపై పోరుకు మద్దతు ప్రకటన

2



హైదరాబాద్,ఏప్రిల్24,(నిజం చెపుతాం) జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ ఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ముస్లింలందరూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు



2

## దండకారణ్యంలో
# కూంబింగ్ ఆపరేషన్..

5000 మంది భద్రతా బలగాలతో మావోయిస్టుల కోసం గాలింపు

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్ట అడవుల్లో భారీ ఆపరేషన్
- గత మూడు రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్.
- కీలక మావోయిస్టు నేతలు ఉన్నారన్న పక్కా సమాచారంతో వేట.
- మావోయిస్టులను చుట్టుముట్టామని బస్తర్ పోలీసుల ప్రకటన.

హైదరాబాద్,ఏప్రిల్24,(నిజం చెపుతాం) తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ తీవ్రతరమైంది. ముఖ్యంగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో గత మూడు రోజులుగా భద్రతా బలగాలు పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో సుమారు 5000 మంది భద్రతా సిబ్బంది (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర బలగాలు) పాల్గొంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. కర్రెగుట్ట పరిసర ప్రాంతాల్లో 300 నుంచి 400 మంది మావోయిస్టులు..వీరిలో హిడ్మా సహా పలువురు అగ్రనేతలు ఉన్నారన్న పక్కా నిఘా సమాచారంతో బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి.

## తెలంగాణలో
# భగ్గుమంటున్న ఎండలు

- తెలంగాణలో రాబోయే 2 రోజులు ఎండల తీవ్రత అధికం
- సాధారణం కన్నా 2-3 డిగ్రీలు పెరగనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- నేడు, రేపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రమాదం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు



హైదరాబాద్,ఏప్రిల్23,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తిరిగి పెరిగే అవకాశం ఉందని, రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత గణనీయంగా అధికమవుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పహల్గాం ఉగ్రదాడితో
# తిరుమలలో అప్రమత్తం

- కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలతో భద్రత పెంపు
- అలిపిరి, ఘాట్ రోడ్లలో వాహనాల క్షుణ్ణ తనిఖీలు
- పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలతో మాక్ డ్రిల్
- ఆలయ పరిసరాల్లో అదనపు బలగాలతో నిరంతర నిఘా



2

# పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్ర ఖండన

పహల్గాంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని పాకిస్తాన్ ప్రేరేపితమైన 'పిరికిపంద చర్య'గా అభివర్ణిస్తూ, దీని వెనుక ఇస్లామాబాద్ హస్తం ఉందని ఆరోపించింది. గురువారం నాడు సీడబ్ల్యూసీ ఒక అధికారిక తీర్మానాన్ని ఆమోదించింది. పహల్గాంలో జరిగిన హేయమైన ఉగ్రదాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు అందులో పేర్కొంది. "పహల్గాంలో జరిగిన ఈ పిరికిపంద ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి" అని తన తీర్మానంలో స్పష్టం చేసింది. దేశంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేందుకే హిందూ యాత్రికులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని సీడబ్ల్యూసీ ఆందోళన వ్యక్తం చేసింది. "దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ తీవ్రమైన కవ్వింపు చర్య నేపథ్యంలో అందరూ సంయమనం పాటించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం" అని తన ప్రకటనలో కోరింది. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

# జమ్మూకశ్మీర్‌కు రాహుల్ గాంధీ..

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ రేపు (శుక్రవారం) జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో గాయపడిన వారిని ఆయన పరామర్శించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతనాగ్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోనున్నారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన రాహుల్ గాంధీ, పహల్గాం ఉగ్రదాడి ఘటన గురించి తెలియగానే తన పర్యటనను మధ్యలోనే ముగించుకుని హుటాహుటిన భారత్‌కు తిరిగి వచ్చారు. ఈ రోజు అఖిలపక్ష సమావేశంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆయన కశ్మీర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం సాయంత్రం జరిగిన అఖిలపక్ష సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, నిఘా సంస్థల అధికారులు పాల్గొని, పహల్గామ్ దాడి పరిణామాలపై నేతలకు వివరించారు. సమావేశం అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఈ దాడిని ఖండించాయి. ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా ప్రతిపక్షాలు పూర్తి మద్దతు ఇస్తాయి" అని తెలిపారు. మరోవైపు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా పార్టీకి చెందిన అన్ని రాష్ట్ర, జిల్లా శాఖలు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించనున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దాడులకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించనున్నట్లు తెలిపాయి. ఇదే సమయంలో, ఏప్రిల్ 25, 26 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఏప్రిల్ 27వ తేదీకి వాయిదా వేసినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దండకారణ్యంలో భారీ కూంబింగ్ ఆపరేషన్.. 5000 బలగాలతో గాలింపు

మావోయిస్టులు తలదాచుకున్న ప్రాంతాలను పూర్తిగా చుట్టుముట్టి, డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో నిరంతరం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా బలగాలు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ భారీ ఆపరేషన్‌తో భీమవరం పాడు, పూజారి కాంకేర్, పామేడు, ఊసూరు వంటి సరిహద్దు గ్రామాల్లో భయాందోళనలు, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నప్పటికీ, దీనిపై అధికారిక ధ్రువీకరణ లేదు. మరోవైపు, మావోయిస్టులు కూడా భద్రతా బలగాలను ప్రతిఘటిస్తున్నారని, అడవుల్లో భారీగా మందుపాతరలు అమర్చామని హెచ్చరికలు చేస్తున్నారనితెలుస్తోంది. మావోయిస్టులను పూర్తిగా చుట్టుముట్టామని, వారికి లొంగిపోవడం లేదా హతమవ్వడం తప్ప మరో మార్గం లేదని బస్తర్ పోలీసులు ప్రకటించినట్లు సమాచారం. దీంతో కర్రెగుట్ట ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారిక ప్రకటన వెలువడలేదు.

# భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

ఉగ్రదాడి అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనూ ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదుల హేయమైన చర్యకు నిరసనగా రేపటి (శుక్రవారం) ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొనాలని, ఆ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించాలని అసదుద్దీన్ ఒవైసీ కోరారు. తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని సూచించారు. పాకిస్తాన్ అన్ని నిబంధనలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ మతమూ ఇలాంటి దాడులను సమర్థించదని, శాంతికి ప్రతీక అయిన ఇస్లాం మతం కూడా హింసకు, దాడులకు వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.

# ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడిలో ఈ దాడి పట్ల తీవ్ర బాధ, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం దృఢ సంకల్పంతో ఉందని, ఉగ్రవాద చర్యల ద్వారా దేశ ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీయలేరని ఆయన అన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్‌కు అండగా నిలిచిన అంతర్జాతీయ సమాజానికి, వివిధ దేశాల నాయకులకు ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెనకడుగు వేయదని, న్యాయం జరిగేలా చూస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, వెంటాడి శిక్షిస్తుంది," అని బిహార్ వేదికగా ప్రధాని స్పష్టం చేశారు. అంతకుముందు, బిహార్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, దేశ వేగవంతమైన అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని ప్రధాని నొక్కి చెప్పారు. 'వికసిత భారత్' లక్ష్య సాధనకు 'వికసిత బిహార్' నిర్మాణం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఉగ్ర ముప్పు హెచ్చరికలు... తిరుమలలో హై అలర్ట్

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో, ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుమలలో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల భద్రతకు ఎలాంటి లోపం రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. తిరుమలకు ప్రధాన ప్రవేశ మార్గమైన అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతను గణనీయంగా పెంచారు. అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై ప్రయాణించే వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు, ప్రైవేటు వాహనాలతో పాటు, భక్తులు తీసుకువచ్చే లగేజీని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఘాట్ రోడ్డు మధ్యలో కూడా తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచారు. అవాంఛనీయ సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధతలో భాగంగా పోలీసు, టీటీడీ విజిలెన్స్, ప్రత్యేక ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, భక్తులను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అనే అంశాలపై ఈ డ్రిల్ సాగింది. శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ మాడ వీధులు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ పరిసరాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తూ, భక్తులు ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వారు స్పష్టం చేశారు.

# ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా మహాసభ జయప్రదం చేయండి



మోటకొండూరు: ఏప్రిల్ 24(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా2వ మహాసభ కరపత్రాలను గురువారం రోజు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ...అఖిల భారత యువజన సమైక్య దేశవ్యాప్తంగా దేశ సమగ్ర సమైక్యతను పరిరక్షించడానికి సమరశీల ఉద్యమాలు నిర్ణయిస్తున్న సంఘం మన భారత దేశ భవిష్యత్తు అభివృద్ధిలో యువత పాత్ర చాలా ముఖ్యమైనది అఖిల భారత యువజన సమైక్య 1959 మే మూడవ తేదీన దేశం కోసం ప్రాణాలర్పిన భగత్ సింగ్ రాజగురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామ రాజు, లాంటి అమరవీరులకు వారసత్వంగా పునికి పుచ్చుకొని యువజన హక్కులకు సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతున్న యువజన ఉద్యమాల వేదికగా ముందుకు కొనసాగుతుంది. యువతరం ప్రగతిశీల అభ్యుదయము దేశ భక్తికి లౌకిక ప్రజాసామిక ఆలోచనలను నైతిక విలువలను మానవ తత్వాన్ని పదుకొల్పడానికి నిరంతరం ఏ.ఐ.వై.ఎఫ్ కృషి చేస్తుంది యువత డ్రగ్స్ మత్తు పదార్థాలను విక్రదారులపై కఠిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలరాజ్ ఏ.ఐ.వై.ఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శులు బోలగాని అశోక్, గొట్టిపాముల సునీల్ కుమార్,జీవికలపల్లి పాండు, ఎండి.గుంశిజీవికలపల్లి గణేష్,ఎం.పాల నర్సిరెడ్డి,జీవికల పెల్లి శేఖర్,గడ్డం శీను రాములు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 14వ వర్ధంతి కార్యక్రమం





**- భగవాన్ సత్య సాయిబాబా సేవలు చిరస్మరణీయం**

**- సోమ సీతారాములు ఆధ్యాత్మికవేత్త**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 24(నిజం చెపుతాం)సామాన్య కుటుంబంలో పుట్టిన సత్య సాయిబాబా,విద్యా, వైద్యం,సామాజిక సేవలను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసారని,ఆయన సేవలు చిరస్మరణీయమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సోమ సీతారాములు అన్నారు.గురువారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 14వ వర్ధంతి (ఆరాధన) సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు వేసి,ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ...కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో నూరు సంవత్సరాల క్రితం జన్మించిన సాయిబాబా,ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాల్లో పదివేల సంస్థల ద్వారా తన సేవలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. సత్య సాయిబాబా ఆచరించిన ప్రేమ,శాంతి,స్నేహం ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన కోరారు. న్యూయార్క్ నగరంలో ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వేసవిలో ప్రయాణికుల,ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం"చలివేంద్రాలు"ఏర్పాటు చేసి సేవలందిస్తున్న భువనగిరి సేవా సమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయిబాబా సేవా సమితి సభ్యులు రాచమల్ల వినోద్ కుమార్,పసుపునూరి నాగభూషణం,సోమ కృష్ణమూర్తి,పెంట బాలరాజు,కట్కం వెంకటేశం,కరుణాకర్, సాయికృష్ణ,మహిళా సభ్యులు సోమ సరస్వతి,పసుపునూరి వాణి,చెన్న ప్రమీల,శోభ,పసుపునూరి మౌనిక,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టి బొమ్మ దహనం.



తుర్కపల్లి, ఏప్రిల్ 24(నిజం చెపుతాం) : మొన్న జమ్మూ కాశ్మీర్లో ని పేహాల్గావ్ ప్రాంతంలో పాకిస్తానీ టెర్రరిస్టులు హిందువుల పైన జరిపిన మరణ హోమానికి నిరసనగా మండల కేంద్రం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు .ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ మాజి అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మినారాయణ,సీనియర్ నాయకులు కందుకూరి చెల్మెయ్య,జిల్లా నాయకులు ధ్యానబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ టెర్రరిస్టులు టూరిస్టుల పైన దాడి చేసినప్పుడు వారు వారిని ఏ దేశం ఏ కులం అని చూడలేదు అని,హిందువులను మాత్రమే టార్గెట్ గా చేస్కొని చంపారు అని,ఈ చర్యకు పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని,ఈ దాడిని ప్రపంచం లో ఉన్న హిందువులందరు ఏకం అయి ముక్తకంఠంతో తో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్,జిల్లా నాయకులు డొంకన రాజు గౌడ్, బీ జె వై ఏం జిల్లా కార్యదర్శి మేకల పాండు, గిరిజన మోర్చ జిల్లా ప్రధనకార్యదర్శి మలోత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు భనోత్ శంకర్ నాయక్,మైనార్టీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ పాషా,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్,గోన కృష్ణ,మండల అధికార ప్రతినిధి కందుకూరి వెను, పాముల రామ చేంద్రం,రాఘుల శేఖర్, నరేష్ నాయక్,రాము నాయక్,గోగికర్ శ్రీను, నగపురి యాదగిరి,బోయిని కిరణ్,ఆకుల శివ,డొంకని వంశి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి**



మోటకొండూరు: ఏప్రిల్ 24(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని తెర్యాల గ్రామనికి చెందిన నల్ల కృష్ణవేణి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి,తెర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజల రాజు,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బొంగు పుల్లయ్య,వాకిటి విమల,ఇరుకుల సునీత, నల్ల యాదగిరి,భూరెడ్డి సుధాకర్ రెడ్డి,మంత్రి శంకర

# నిజాయతీ చాటుకున్న డిండి మండల నిజంనగర్ వాసి

**- ఎర్పుల రామకృష్ణను అభినందించింది ఆర్.టి సి సిబ్బంది**



డిండి ఏప్రిల్ 24 నిజంచెపుతాం :డిండి మండలం నిజాం నగర్ గ్రామ నివాసి అయిన ఏర్పుల రామ కృష్ణ తన మేన కోడలు ను దేవరకొండ బస్టాండ్ లో బస్సు ఎక్కిస్తున్న సందర్భంలో దేవరకొండ నుండి హైద్రాబాద్ వెళ్తున్న బస్సులో ఒక ప్రయానికుడి పర్సు రామకృష్ణకు దొరికింది. ఆ పర్సును దేవరకొండ బస్టాండ్ కౌంటర్లో ఆర్ టి సి సిబ్బందికి అందజేశాడు .నిజాయతీ చాటుకున్న రామకృష్ణను ఆర్ టి సి సిబ్బంది మరియు నిజాం నగర్ గ్రామస్తులు అతనికి అభినందనలు తెలిపారు.

# మండల పరిషత్ కార్యాలయంలో డి ఎల్ పిఓ రివ్యూ మీటింగ్

డిండి (గుండ్ల పల్లి) ఏప్రిల్24 నిజంచెపుతాం : డిండి మండలపరిషత్ కార్యాలయంలో డీఎల్ పి ఓ శంకర్ నాయక్ నేడు పంచాయతీ సెక్రటరీ లు టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, ఏ పి ఓ రాజు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్అసిస్టెంట్లు, పాల్గొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం డీ ఎల్ పి ఓ శంకర్ నాయక్ ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉ ద్యోగులు సన్మానించారు.



# పాలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత..

### - మాజీ ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్ 24(నిజం చెపుతాం)బొమ్మలరామారం మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామానికి చెందిన మండల నాయకులు తొంట సత్యనారాయణకు ఇటీవల ప్రమాదవాశాత్తు గాయపడిన సందర్భంగా వారిని పరామర్శించిన మాజీ ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మండల సినియర్ నాయకులు ఉప్పల బాబు,ఉప్పల కృష్ణ తల్లి గారు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే విధంగా సోలిపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చీర్ల యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచులు హారిక లక్ష్మా రెడ్డి,నవీన్ గౌడ్, బూడిద శంకర్,ఉ పసర్పంచులు చందర్ నాయక్,దండు యాదగిరి,మండల



నాయకులు పోషంరెడ్డి,శ్రీకాంత్ గౌడ్, సింహ రెడ్డి,మైలారం రామకృష్ణ,బాలనర్సయ్య గౌడ్,నిరుగొండ రమేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,వంశీ,గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య,రాజు నాయక్, రమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, బాలేష్ గౌడ్,అశోక్ నాయక్,జోగు నర్సింహా,తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ శిక్షణా తరగతులను ప్రారంభించిన మాజీ ఎంఈఓ పటేల్ సుధాకర్ రెడ్డి

### - కంప్యూటర్ శిక్షణా తరగతులను ప్రారంభించిన మాజీ ఎంఈఓ పటేల్ సుధాకర్ రెడ్డి

ఆలేరు ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఆలేరు మాజీ మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా అలెరు పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకట రమణ జూనియర్ కళాశాల లో వి.ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ వారి కంప్యూటర్ శిక్షణా తరగతులను ఆలేరు మాజీ మండల విద్యధికారి పటేల్ సుధాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సెంటర్ నిర్వాహకులు పటేల్ వంశీ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడినని,ఉదయం బాలికలకు,మధ్యాహ్నం బాలురకు చెప్పబడుననీ అన్నారు. కంప్యూటర్ శిక్షణ నిర్వాహకులకు 20 సంవత్సరాల అనుభవం ఉంది. శిక్షణ అనంతరం ప్రభుత్వ అమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడుననీ,ఆలేరు లో కొంత కాలంగా శిక్షణ కేంద్రాలు



లేకపోవడం తో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళడం జరుగుతున్నందున,ఎంతో మంది ఆలోచన మేరకు ఆలేరు లో కంప్యూటర్ శిక్షణ కేంద్రం పున: ప్రారంభిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైండ్ ట్రీ అకాడెమీ నిర్వాహకులు శ్రావణ్ కుమార్,అంకం రాము,కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప,కంప్యూటర్ శిక్షణ నిర్వాకులు వంశి రెడ్డి,పెండెం స్వామి,అలేటి క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన న్యాయవాదులు

ఆలేరు ఏప్రిల్ 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం కోర్టు కాంప్లెక్స్ మెయిన్ గేటు వద్ద నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వనమరాజు మాట్లాడుతూ కుల,మత,ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను,సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లో ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉ



గ్రవాదుల చర్యలను,దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సీస శ్రీనివాస్ గౌడ్,రావుల రవీందర్,తుంగ హరికృష్ణ,సిద్ధులు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై దాడి చేసిన ఉ గ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### - తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి.షానూర్ బాబా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 24(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని




నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ మాస్టర్ స్కూల్ నందు లాలిత్యం హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు

డిండి ఏప్రిల్ 24, నిజంచెపుతాం : లాలిత్యం ప్రైవేట్ హాస్పిటల్ వనస్థలిపురం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి పరిసర ప్రాంతంలో గల లిటిల్ మాస్టర్ స్కూల్ నందు బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలను అందించారు. పాఠశాలలోని దాదాపు 380 మంది బాల,బాలికలకు వైద్య పరీక్షలు చేసి,అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని,ప్రతినిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పులిగిల్ల శ్రీపతిరావు, నాయకులు ఎటి కృష్ణ,బొల్లె శైలేష్,హాస్పిటల్స్ జిఎంలు కొండోజు శ్రీనివాసాచారి, సంతోష్, పిల్లల వైద్యనిపుణులు అన్వేష్,సంతోష్ చారి,మార్కెటింగ్ మేనేజర్ నవీన్ చారి,క్యాంపు



కోఆర్డినేటర్ డి.మహేష్ గౌడ్,నర్సులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం వారు లాలిత్యం హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, సేవలను కొనియాడారు.

# బిజెపి సర్కార్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడు లకు వ్యతిరేకంగా పోరాడుదాం

### - 139వ మే డే స్ఫూర్తిని కొనసాగిద్దాం!!

ఆలేరు ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ తెచ్చే 44 చట్టాలను నాలుగు నాలుగు కోడులుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139వ మే డే ను కార్మికులు జరపాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో 139 వ మేడే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కార్మికులు కొట్లాడి సాధించుకున్న హక్కులను పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుటకు లేబర్ కోడులను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి కనీసం పని భద్రత లాంటి సౌకర్యాలు లేవు,అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జీవితం కొనసాగిస్తున్నారు. ఈ లేబర్ కూడా మూలంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుంది. కాబట్టి వెంటనే లేబర్ కోడులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 28 వేల రూపాయలను ఇవ్వాలనీ,సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజన ప్రజలను కాల్చి చంపుతున్నారు. దేశ ఖనిజ సంపదను అంబానీ




ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశ సరిహద్దులు ఊ%శీ%చాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ కు ఉపయోగించడం వల్ల ఈ రోజు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడ్డారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. పుల్వామాలో ప్రాణాలు కోల్పోయిన జవానులకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,నాయకులు పంజాల మురళీ,కుర్రి మార్కండేయ,భూష శ్రీశైలం,తమ్ముడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పై ఉగ్రదాడి తీవ్రంగా కలిచి వేసింది ముష్కర మూకలను ఏరి వేయాలి

### - కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మా

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 24,(నిజం చెపుతాం):జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో మంగళవారం జరిగిన కాల్పులలో 26 మంది పర్యాటకులు అసువులు బాయటం తీవ్రంగా కలచివేసిందని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మా అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ చీల్చి చెందాడాలని భారత్ పై కన్నెత్తకుండా ఉ గ్రవాదులను ఏరివేయాలని కోరారు. ఉగ్రదాడిలో గాయపడిన,మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మరణించిన భారత పౌరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి అమాయకులను బలి తీసుకోవడం పాకిస్తాన్ ప్రేరేపిత ఉ గ్రవాదంగా భావిస్తున్నాం పాకిస్తాన్ ఉగ్రవాదులను తొక్కి అణచివేయాలని,కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే పర్యాటక రంగం వృద్ధి చెంది



అక్కడి సామాన్యులకు యువతకు ఉపాధి లభిస్తున్న తరుణంలో మంగళవారం రోజున ఉద్దేశపూర్వకంగానే ఉగ్రవాదులు పర్యాటక రంగాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి చేశారని ఇలాంటి పిరికిపంద చర్యలకు భారతదేశం ఎప్పటికీ తలవంచదని దెబ్బకు దెబ్బ కచ్చితంగా తీస్తుందని తెలియజేశారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో పంచాయతీలు బలోపేతం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 24:-గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో బలోపేతం కానున్నాయని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 నుండి అమలులోకి రావడంతో అప్పటినుండి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ చట్ట సవరణతో పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హెూదా లభించిందన్నారు. రాజకీయ అధికారం క్షేత్రస్థాయికి వికేంద్రీకరించబడిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యధిక ప్రజా భాగస్వామ్యానికి ఆనవాలు మన పంచాయతీలని అన్నారు. కానీ కొన్ని రాష్ట్ర



ప్రభుత్వాల నిర్వాకం వల్ల పంచాయతీరాజ్ సంస్థలు ఆర్థికంగా కుదే లయ్యాయని అన్నారు. కానీ రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ రాకతో గ్రామాలకు మళ్లీ స్వర్ణ యుగం, పంచాయతీలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు .గ్రామాలకు ఏం చేస్తే తిరిగి పునర్జీవనం పొందుతాయో ఆ దిశగా పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ సంస్థలను గాడిలో పెడుతున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ఆర్థిక అభివృద్ధి అన్న మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అడబాల తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , చింతపల్లి సుబ్బారావు, ఎస్ . శ్రీ నగేష్, ప్రసాద్ నాయుడు, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కులాన్ని అవహేళన చేసిన యాంకర్...

**- నాయి బ్రాహ్మణ కులాన్ని అవహేళన చేస్తూ కించపరుస్తూ లైవ్ చానల్ లో మాట్లాడిన పులి సీతామహాలక్ష్మిపై చట్టపరమైన చర్యలు కోరిన గోపాలకృష్ణ**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 24:-నాయి బ్రాహ్మణ కులాన్ని అవహేళన చేస్తూ కించపరుస్తూ లైవ్ చానల్ లో మాట్లాడిన పులి సీతామహాలక్ష్మిపై చట్టపరమైన చర్యలు కోరుతూ ఈ రోజు కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ని కలిసి పులి సీతామహాలక్ష్మి పై చర్యలు కోరుతూ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. చానల్ లో ఇంటర్వ్యూ చేసిన యాంకర్ కూడా నిషేధిత పదాలు పలుకుతూ ఇంటర్వ్యూ ఇస్తున్న పులి సీతను అడ్డుకోలేదు సరికదా సదరు ఇంటర్వ్యూను టెలికాస్ట్ చేసారు దీనివలన సుమారు దేశవ్యాప్తంగా ఉన్న 6 కోట్ల నాయిబ్రాహ్మణ సమాజం మనసులు గాయపడినవి ప్రజాస్వామ్యంలో ఏ కులాన్ని ఏ వృత్తిని కించపరిచే అధికారం ఏ వ్యక్తికి లేదు అటువంటి తరుణంలో మా కులాన్ని మా వృత్తిని కూడా కించపరుస్తూ అవహేళన చేస్తూ మా మనసులు గాయపరిచిన పులి సీతామహాలక్ష్మి , సంబధిత ప్రోగ్రాం కండక్ట్ చేసిన యాంకర్ మరియు నిషేధిత పదాలు ఉన్నను వార్తను టెలికాస్ట్ చేసిన సంబంధిత ఛానల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు కోరడం జరిగింది . ఈ క్రమంలో జనవాణి చానల్ హరీష్ లైవ్ లో ఉన్నప్పుడు పులి సీతామహాలక్ష్మి ని చానల్ లైవ్ లోకి తీసుకుని లైవ్ లో మాట్లాడుతున్నాను దీనిపై మీ వివరణ ఏమిటి అని చానల్ ప్రతినిధి అడుగగా వారిపై ఆగ్రావేశాలతో మాట్లాడిన తీరు యావత్ ప్రపంచం చూసింది . దీనిని బట్టి చూస్తే ఆవిడ కావాలని వాంటెడ్ కించపరచాలని ఉద్దేశంతో మాట్లాడినట్లుగా భావిస్తున్నాము .వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాముకాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అన్ని విషయాలు కూలంకషంగా పరిశీలించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాము అని హామీ ఇవ్వడం జరిగింది.ఒకవేళ ఉపేక్షించిన యడల రాష్ట్ర వ్యాపంగా దేశవ్యాప్తంగా ఉన్న నాయిబ్రాహ్మణ సమాజం పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టి నిరసన బంద్ లు చేయడానికి ప్రణాళిక రచిస్తున్నామని నవసమాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మరియు ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు కార్యక్రమంలో బహుజన నాయకులు కందికట్ల మణిబాబు కాకినాడ రూరల్ గౌరవ సలహాదారులు మరియు ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య నాయకులు కోట ఉమా అచ్యుత రమణ, కోరుప్రోలు గణేష్, వేపాడ బాబ్జి , మహేంద్రవాడ దుర్గాప్రసాద్ బలగం బాబూరావు ,ఐ శ్రీనివాస్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు

# ఎస్. ఎస్. సి ఫలితాల్లో అనపర్తి శ్రీ చైతన్య విద్యా సంస్థ లు ప్రభంజనం

నిజం చెప్తుంతాం న్యూస్ అనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 24తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి :ఎస్. ఎస్. సి 2025ఫలితాల్లో అనపర్తి శ్రీ చైతన్య విద్యాలయ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ప్రతిభ ను కనబరచి అనపర్తి మండలం లో ఏ విద్యాసంస్థల కు రాని విధంగా అత్యధికముగా 593మార్కులు సాధించి అనపర్తి మండలం లో సత్తి వెంకటసాయిసుచరణ్ రెడ్డి ప్రథమ స్థానం లో నిలిచారు. ఆర్, సోనియా నవ్యశ్రీ 590మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో నిలిచారు. ఎన్, భవిత సాత్విక దేవి ప్రియ 585మార్కులు సాధించి తృతీయ స్థానం లో నిలిచారు.మొత్తం గా చూసుకొంటే 531మార్కులు తో విద్యార్థుల ప్రతిభ ను తెలియచేసారు.ఆల్ సబ్జెక్ట్ 100కి 100సాధించిన విద్యార్థులు 13మంది 550మార్కులు సాధించిన విద్యార్థులు 14మంది,2025పదో తరగతి పరీక్ష కు హాజరై న విద్యార్థులు అందరు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు అనపర్తి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు అని,స్కూల్ ప్రిన్సిపాల్ వి ఎన్, రత్నాజీ తెలియచేశారు.ఇంతటి ఘన విజయం సాధించిన శ్రీ చైతన్య విద్యార్థుల అందరూ కి రీజనల్ ఇంచార్జి ఎమ్ వి ఎల్ నరేష్, ఎగ్జిక్యూటివ్ ఏ జి ఎమ్ ఎమ్ వి సురేష్, కో ఆర్డినేటర్ కిరణ్ పాండే,అభినందనలు తెలయచేసారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వి ఎన్ రత్నజీ, డీన్. వై వి రాజు, స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయను లు పాల్గొన్నారు.






# డిప్యూటీ సీఎం పర్యటనకు ప్రత్యేక పర్యవేక్షణ





కాకినాడ, ఏప్రిల్ 24 (నిజం ప్రతినిధి):గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం పర్యటన సజావుగా సక్రమంగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 25న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురంలోని పవన్ కళ్యాణ్ పర్యటించే ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు పట్ల జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో పాటు రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రజలు ఇటువంటి ఇబ్బందులుపడకుండా చూడాలన్నారు. సాధారణ ప్రజలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బట్టర్ మిల్క్, ఫ్యానులు, స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన ఉమెన్ అండ్ చైల్డ్ విభాగాన్ని ప్రారంభించిన మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 24 :- ఉభయగోదావరి జిల్లాల్లోనే మొట్టమొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ నందు పూర్తిస్థాయి అధునాతన ఉమెన్ అండ్ చైల్డ్ విభాగాన్ని పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు . గౌ. శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, గౌ. శ్రీ తుమ్మల రామస్వామి ( బాబు) మరియు యువ నాయకులు గౌ. శ్రీ పంతం సందీప్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గౌ.శ్రీ నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ఈ ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం రావడం కాకినాడ జిల్లా ప్రజలందరికి శుభ పరిణామం అని, మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ లో అందుబాటులో ఉన్న మల్టీ స్పెషాలిటీ విభాగాలతో పాటు ఈ తల్లి మరియు పిల్లల వైద్య సేవలు కూడా బాగా అభివృద్ధి చెంది కాకినాడ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో అత్యుత్తమ సేవలు అందించాలి అని అన్నారు. దానితో పాటు ఈ విభాగము నందు అత్యధునిక వైద్య పరికరాలు, అనుభవం కలిగిన వైద్యులు మరియు సిబ్బంది సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియచేసారు.ఈ సందర్భంగా గౌ.శ్రీ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వైద్యాన్ని అతి తక్కువ ఖర్చు తో అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు తల్లి మరియు పిల్లల విభాగం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.ఈ సందర్భంగా గౌ. శ్రీ పంతం సందీప్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ప్రజలు ఇప్పటివరకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి నగరాలకు వెళ్లి, ప్రీమెచ్యూర్ పిల్లలకు మరియు తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు వైద్యం చేయించుకునే వారు కానీ ఇప్పుడు మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ నందు పూర్తిస్థాయి అధునాతన ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం నందు ఉన్నత స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం జరిగింది కనుక కాకినాడ జిల్లా ప్రజలకి ఇది ఒక మంచి అవకాశం అని హర్షం వ్యక్తం చేశారుమెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ ఎం శుభాకర రావు మాట్లాడుతూ అధునాతన ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం నందు అపార అనుభవం కలిగిన గైనకాలజిస్ట్ లు మరియు పీడియాట్రిషియన్ ఉన్నారు అని మరియు అధునాతన టెక్నాలజీ కలిగి ఉన్న పి ఐ సి యు , ఎన్ ఐ సి యు వంటి అత్యవసర సేవలు అందించే విభాగం అందుబాటులో ఉన్నది అని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత వచ్చే ప్రతీ సమస్యకి వైద్య సేవలు ఒకే గొడుగు కింద అందించే విషయంలో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారు అని తెలిపారు.అనంతరం గైనకాలజీ మరియు పెడియాట్రిక్ విభాగ వైద్యులు మాట్లాడుతూ సులువు ప్రసవాలు, నెప్పి లేని ప్రసవాలతో పాటు క్లిష్టమైన ప్రసవాలు, నవ జాతి శిశువుల సమస్యలకు కూడా వైద్యం అందించి తల్లి మరియు పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ అందించడం లో తమ వంతు కృషి చేస్తాము అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ ఎం శుభాకర రావు తో పాటు గైనకాలజీ విభాగ వైద్యులు, డా లక్ష్మీ ప్రవీణ, డా కస్తూరి భాయ్, డా శ్రావణి సాక్షి, డా సుజనా నిమ్మకాయల, పెడియాట్రిక్స్ వైద్యులు డా ఉప్పల సుబ్బారావు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్యార్జనతోనే మంచి ఫలితాలు : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్ :24 పది ఫలితాల్లో పట్టణస్థాయిలో తొలి, తరువాతి స్థానాల్లో నిలిచిన విద్యార్థుల్ని, తల్లిదండ్రుల్ని ప్రత్యేకంగా అభినందించిన ప్రత్తిపాటిపదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిఒక్కరూ ఉన్నత చదువుల్లో మరింత బాగా రాణించాలని, ఒత్తిడిలేని విద్యార్జనతో విద్యార్థిని విద్యార్థులు మంచి గుర్తింపు సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. తాజాగా విడుదలైన పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని మాజీమంత్రి ప్రత్తిపాటి గురువారం తన నివాసంలో అభినందించారు. స్థానిక వి.వి.ఐ.టీ, వికాస్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తంచేశారు. పట్టణస్థాయిలో తొలిస్థానంలో నిలిచిన ఇందుశ్రీ సహా తరువాతి స్థానాల్లో నిలిచిన బాల త్రిపుర, యోగేంద్ర వెంకటసాయినాథ్, యశ్విన్, హేమహారిక, దుర్గ, అశ్వినిలను మాజీమంత్రి పేరుపేరునా మెచ్చుకున్నారు.



# బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు, ఆలయనిర్వాహకులకు సూచించిన ప్రత్తిపాటి**

**- సాంస్కృతిక కార్యక్రమాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ వారిని ఆదేశించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్:24చిలకలూరిపేట మండలంలోని బొప్పూడిలో నేడు ప్రారంభమైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి 42వ వార్షికోత్సవం, తిరునాళ్లలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్న ప్రత్తిపాటి, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అర్చకుల ఆశీర్వచనం తీసుకున్నారు. స్వామివారు చాలా మహిమగలవాడని, ఆంజనేయుని నమ్ముకున్నవారికి ఎలాంటి బాధలు, కష్టాలు ఉండవని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులని అడిగి తిరునాళ్ల ఏర్పాట్ల గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి, భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరునాళ్లలో భాగంగా ఏర్పాటయ్యే ప్రభలు, వాటివద్ద జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటుచేయాలని ప్రత్తిపాటి స్థానిక పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, అంబటి సోంబాబు, గుంటూ కోటేశ్వరరావు, కందుల రమణ, గుంటూ సుబ్బారావు, గట్టినేని సాయి, వలేటి హిమామంతరావు, తుపాకుల అప్పారావు, పద్మ, అనితా భాయి తదితరులున్నారు.

# అమూల్యకు ఎకరం పొలం మంజూరు చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్:24 593 మార్కులతో నరసరావుపేట డివిజన్ లో మొదటి స్థానం గా పల్నాడు జిల్లాలో మూడో స్థానంలో నిలిచిన నాదెండ్ల మండలం జడ్.పి.హెచ్.ఎస్ తూబాడు విద్యార్థిని అమూల్యను అభినందించడంతోపాటు.. ఎకరం పొలమును పల్నాడు జిల్లా కలెక్టర్ అమ్మాయి తండ్రికి మంజూరు చేశారు. నరసరావుపేట %ఠ=ాద=ణా% తక్షణమే అప్రూవల్ చేయడం జరిగింది.



# విద్యార్థి ని అభినందించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా నిజం న్యూస్ ఏప్రియల్: 24 యడ్లపాడు మండలం మైదవోలు గ్రామానికి చెందిన పిట్టల శివయ్య మనుమరాలు విజయలక్ష్మి, నాదెండ్ల మండలం చిరుమామిళ్ల హైస్కూల్లో 10 వ తరగతి చదువుతూ గత మార్చిలో పరీక్షలు రాయగా, వాటికి నిన్న ప్రకటించిన ఫలితాలలో 591/600 మార్కులు సాధించిన సందర్భంగా వారు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ని కలువగా విద్యార్థి విజయలక్ష్మి కి అభినందనలు తెలిపి ముందు రోజుల్లో మరింత ఉన్నతిని సాధించాలని ఆకాంక్షించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ టాపర్ గా నిలిచిన హెూమ్ గార్డ్ తిరుపతి కూతురు అనుశ్రీకి అభినందన

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్.**



మహబూబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, (నిజం న్యూస్)బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో హెూంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న మదాసు తిరుపతి హెచ్ జి నెంబర్: 1095 కూతురు అనుశ్రీ హన్మకొండ విష్డమ్ జూనియర్ కాలేజ్ నుండి ఎంపీసీ మొదటి సంవత్సరం లో 468 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ , అనుశ్రీ ను ప్రత్యేకంగాఅభినందించారు.భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్.ఐలు భాస్కర్, సోములు, హెూంగార్డ్ యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ముష్కర దాడికి నిరసనగా తొర్రూరు పట్టణంలో ముస్లింల భారీ ర్యాలీ

**-తొర్రూరు ఏప్రిల్ 24(నిజం చెప్పుతాం)**



కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ నుంచి తలపించే పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతుల పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకర్ఠంతో ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామని అన్నారు ప్రశాంతంగా ఉండే ప్రాంతాలలో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడటం ఎంతో విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశధికారి యూసఫ్, ముస్లిం మత పెద్దలు యాకూబ్ పాషా, సయ్యద్, గుంశావళి,గఫార్, మహమూద్,బాబా, జఫిరుద్దీన్, ఖలీల్,బషీర్, ఇస్లాం,రషీద్, రియాజ్, కరీం,గౌస్ పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి “మేడే”ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మికులు పోరాటాలు చేయాలి...

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుడ్డేలా రామ్మూర్తి, సిపిఎం పట్టణ నాయకులు చీపిరి యాకయ్య పిలుపు**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్24,( నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలోని 30 వ వార్డులో గురువారం గుండ్లకుంట కాలనీలో సిపిఎం మహిళా శాఖ సమావేశం మీసాల స్వరూప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుడ్డేల రామ్మూర్తి, సిపిఎం పట్టణ నాయకులు చీపిరి యాకయ్య పాల్గొని మాట్లాడుతూ, అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని ఆనాడు లక్షలాది మంది కార్మికులుపోరాడి ప్రాణ త్యాగం చేశారని, వారు చేసిన ప్రాణత్యాగంతో పని గంటలు తగ్గాయని, ఆ త్యాగమే నేడు మనం జరుపుకునే “మేడే” అని అన్నారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేడు కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించాలని కోరారు, ప్రతి వాడవాడలో కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోని, కార్మికుల ఐక్యతను చాటాలని కోరారు, ఆ ఉద్యమ ఫలితమే పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం పుట్టిందని,ఆనాటి పోరాట స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకొని మహాకవి శ్రీ శ్రీ ఆ నినాదం అన్నారని,నేడు మనం జరుపుకునే మేడే ఆనాడు ప్రాణ త్యాగం సిన అమరలకు నివాళులర్పించడం అన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు కందిపాటి సైదమ్మ, తలారి శైలజ, చేరాల రాజేశ్వరి, బజ్జూరి రాజేశ్వరి, దాసరి లలిత, చీపిరి స్వప్న, స్వర్ణపు సుహాసిని, బొల్లంపల్లి సువర్ణ, బొల్లంపల్లి గౌతమి, పుచ్చకాయల కవిత, చదవాల ఉమారాణి, బొల్లంపల్లి ఎల్లమ్మ, కొండ్ర ఎలేంద్ర, దుడ్డెల సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకర్ గడల రాంచరణ్ కు ఘన సన్మానం




తొర్రూరు ఏప్రిల్ 24 (నిజం చెప్పుత తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రాంచరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రాంచరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు కైవసం చేసుకుని కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ లోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేవీఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన గడల రాంచరణ్ ను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థి గడల రాంచరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రాంచరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి, అంకిత భావంతో చేసిన విద్యా బోధన , కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం వల్లనే తాను రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్.

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు**

**- గాంధీభవన్ లో టిపిసీసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి డా.పానుగోటి సోమేశ్వర్ రావు**



తొర్రూరు ఏప్రిల్ 24(నిజం చెప్పుతాం)పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్లో టిపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇంకా.... ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా... కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మే నెలంతా వేసవి సెలవులు ఇవ్వాలి


**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా**



మహబూబా బాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 24,( నిజం న్యూస్)అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి దారా స్నేహబిందు మాట్లాడుతూ మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని, వడదెబ్బ వల్ల పసిపిల్లలు అస్వస్థకు గురై అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా శాఖలో పాఠశాలలకు వేసవి సెలవులను అమలు చేస్తున్నారన్న విధంగానే అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కర్నాటక రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం జిల్లా అధ్యక్షులు బి.సంపూర్ణ, కవిత వీరలక్ష్మి, ఆండాలు, మల్లికాంబ లక్ష్మి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి కార్యవర్గం ఎన్నిక

ఇల్లంతకుంట ఏప్రిల్ 24(నిజం చెపుతాం )ఇల్లంతకుంట మండలం లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్ హెచ్ ఆర్ సి కార్యవర్గాన్ని మండల చైర్మన్ కాసుపాక శ్రీనివాస్ అధ్యక్షతన పాల్గొని ఎంపిక చేయడం జరిగిందివైస్ చైర్మన్ గా. గంగ%శీ% అనిప్రధాన కార్యదర్శిగా.పినకాసి మనోహర్సహాయ కార్యదర్శులుగా, కాసుపాక బాబు, నా రెడ్డి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు సంస్థ విధివిధానాలకు లోబడి పని చేస్తామని, సమాజంలోని ప్రజలకు పౌరులకు సంబంధించిన పౌర హక్కులకు భంగం కలిగినప్పుడు ఎప్పటికప్పుడు స్పందిస్తామని తెలియజేశారు.


NATIONAL HUMAN RIGHTS COMMITTEE
NHRC
"STAND AND FIGHT TOGETHER FOR HUMAN RIGHTS
FIGHT FOR CORRUPTION, CRIME, VIOLENCE. BRING PROGRESS"
DR MOHAMMAD YASEEN (ADVOCATE) - NATIONAL CHAIRMAN
BADDIPADIGA SRINIVAS REDDY (EX-ARMY) -STATE CHAIRMAN (TELANGANA)
Date- 24.4.2025

APPOINTMENT LETTER

Sri. Gangaram Anil . We are happy to let you know that the vice chairman of Ellanthakunta Mandal for the National Human Rights Committee (NHRC) has appointed you.

"The NHRC's agenda is to expose corruption and irregularities within government and private organizations, and to pursue legal action to prevent human rights violations. We expect you to work selflessly to advance the NHRC organization, adhering to its rules and regulations."

With Best Wishes....

Yours Truly...
M Srinivas Reddy
-Rajanna Sircilla Dist Chairman

nationalhrcommittee@gmail.com
nhrc.committee.ts@gamil.com

# పూలే, అంబేద్కర్ జన జాతర సభ ను జయప్రదం చేయాలి

**- ఈనెల 27 న మహబూబాబాద్ ఐఎంఏ బిల్డింగ్ లో జరుగు జన జాతర సభకు అందరూ ఆహ్వానితులే,**

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్యలి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24,( నిజం న్యూస్).భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 27 న ఉదయం 10:30 గంటలకు ఐఎంఏ హాల్ నందు జరుగు పూలే, అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, సూర్ణపు సోమయ్య మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు గుమ్మునూరు సెంటర్లో కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగానాయకులుమాట్లాడుతూ,కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే, అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులోముంచుతుందనివారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధిఎలామెరుగుపడుతుందన్నారదేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే- అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు. 27 న 10:30గంటలకు ఐఎంఏ బిల్డింగ్ నందు లో జరిగే జన జాతరలో “ ప్రధాన వక్త . ప్రొఫెసర్ గడ్డం కృష్ణ, కాకతీయ యూనివర్సిటీ వక్తలు ధర్మారపు పీరోజీ, గణేష్ లెక్చరర్ పొలిటికల్ సైన్స్ మహబూబాబాద్ సాధుల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల వీరస్వామి ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి జె సి బయ్యారంసువర్ణపు సోమయ్య, మాజీ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ మహబూబాబాద్ దుడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లు హాజరవుతున్నారు.పాట మాట కార్యక్రమాలు, వుంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణలో పాల్గొన్నవారు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, సూర్ణపు రాజు, బేతమల్ల విజయలక్ష్మి, నూనె శ్రీనివాస్, మట్టి నరేష్, పాక నాగార్జున, దుడ్డేల యుగేందర్, వర్రీ మల్లయ్య, రాంబాబు, కాగితపు ఐలయ్య, చాగంటి ముత్తయ్య, మాదాసు శ్రీను,బట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి



**- పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి**
**- నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)ఏఎస్సై నుండి ఎస్సైగా కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన (2) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ.పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న ఖిలాఘనపూర్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఎం,సుధాకర్, ఎస్సైగా, వనపర్తి రూరల్ పోలీస్టేషన్ కానిస్టేబుల్ ఎన్, రాజగౌడ్, హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ గారు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అదనపు ఎస్పీ, మహేశ్వరరావు,పదోన్నతి పొందిన ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా ఉగ్రవాది దిష్టిబొమ్మ దహనం

**- సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)దేశంలో ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ నేత గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గామ్ వద్ద భారతీయులు పర్యాటకులు 27 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్ లో ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలని,మతసామరస్యం విలసిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశంలో నక్సలైట్ల ను చంపించే పనిపై ఉన్న దృష్టి ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో లేదన్నారు. మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానీయబోమన్నారు. పార్టీలు ఎన్ని ఉన్నా దేశం శాంతి సామరస్యం కాపాడడంలో ఏకమవుతామన్నారు. 27 మందిని బలిగొన్న ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పురావృతం కాకుండా చూడాలన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిపిఐ, ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎర్ర కుర్మయ్య, శిరీష, వెంకటమ్మ, జ్యోతి, చిన్న కుర్మయ్య, బాలరాజు రాముడు, నరేష్, వంశి, విజయ్, ప్రకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)గురువారం ఉదయం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఏ.ఎన్.సి రిజిస్టరు,ఈ.డి.డి, మందుల స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు.ప్రస్తుతం ఉన్న మందులు, వాటి తుది గడువు తదితర అంశాలను పరిశీలించారు. గర్భిణుల ఏ.ఎన్.సి సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ రక్త హీనత లేకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# వనపర్తిలో జాగృతి కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం...

**- సాధారణ విద్యార్థులు కార్పొరేట్ స్థాయి మార్కులు**
**- ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ ర్యాంకులతో మరోసారి ప్రభంజనం**
**- యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యామ్ కుమార్**
**- కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్..**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)సాధారణ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధిస్తూ స్టేట్ ర్యాంక్ కులతో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ, సంవత్సరం ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల యజమాన్యం విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులు రాష్ట్రస్థాయి మరియు ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ ర్యాంకులతో మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.చరిత 1000 మార్కులకు గాను 995, భవ్య 992, బి,శ్వేత 989, కే మేఘన 988, జి శ్వేత 988, వై నర్మదా 988 ,ఆర్ ప్రవళిక 988, సెకండ్ ఇయర్ బైపిసి లో ఏ.జ్ఞానేశ్వరి 1000 మార్కులకు గాను 988, ఏం లిఖితాంజలి 981, సెకండ్ ఇయర్ సీఈసీ లో బి.సురేష్ 957 సుమంత్ 951 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు విజయ దంకా మోగించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను పి.లావణ్య 468, కే. అపూర్వ 467, వేణు ప్రసాద్ 467, సిహెచ్ అర్జున్ 466, టి.పరుశరాముడు 464,బాల సిద్ధార్థ 464, బాల్ సింగ్ 464, త్యాగరాజు 463, నాగచైతన్య 463, వెంకట్ రాముడు 462, ఇంద్ర 462 ,శ్రీజ 462, నారి సాహితీ 461, రామ్ తేజ 461, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మరియు బైపీసీ మొదటి సంవత్సరంలో ఎన్.అర్చన 440 మార్కులకు గాను 433, నస్రిన్ భాను 432, అనూష 432, వైష్ణవి 432, మార్కులను సాధించి మరోసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు అదేవిధంగా ఎంఈసి మొదటి సంవత్సరంలో 487, సీఈసీ మొదటి సంవత్సరంలో ఎం శ్రీలత 465, మరియు అశోక్ 461, మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లుగా నిలిచారు అని తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యాం కుమార్ సత్యనారాయణ శాలువాలతో సన్మానించి మెమొంటోల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో స్టేట్ ర్యాంక్ లను మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలను సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాము.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తాం..

**- 100 శాతం గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు**
**- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం గ్రౌండింగ్ చేసే విధంగా బ్యాంకర్లు, సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం విజయవంతం చేసేందుకు గురువారం మధ్యాహ్నం ఐ.డి. ఓ సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో ప్రత్యేక సంప్రదింపుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద రూ. 50 వేల నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించనుందన్నారు. ఈ పథకంలో 70 నుండి 100 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని మిగిలిన మొత్తం మాత్రమే బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2495 యూనిట్లు మంజూరు కాగా 6085 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 1328 యూనిట్లు మంజూరు కాగా 2677 దరఖాస్తులు నమోదు అయినట్లు తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 445 యూనిట్లు మంజూరు కాగా 2130 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 29 యూనిట్లు మంజూరు కాగా 64 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు అయినట్లు తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా ఇవ్వాల్సిన సబ్సిడీ నిధులు కేటాయించినందున రాజీవ్ యువ వికాసం విజయవంతం చేసి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న పి.డి.డిఆర్డీఓ ఉమాదేవి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటినీ, లబ్ధిదారుల ఎంపిక మే, 21 లోగా పూర్తి కావాలని అన్నారు. మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తుదారుల దరఖాస్తులు పరిశీలన డెస్క్ స్క్రీన్ పూర్తి చేసి అర్హుల జాబితాను రూపొందించాల్సి ఉందన్నారు. మండలంలోని బ్యాంక్ సర్వీస్ బ్రాంచిల ద్వారా యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని బ్యాంక్ కాన్సెంట్ ఇస్తేనే లబ్ధిదారులకు యూనిట్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అందుకే బ్యాంకర్లు, కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని వంద శాతం విజయవంతం చేయాలని కోరారు.జిల్లాకు కొత్తగా వచ్చిన లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, అసిస్టెంట్ ఎల్డియం సాయి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, ఇతర అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# జిల్లాలలో నమోదు అయి గుర్తించబడని రాజకీయ పార్టీల వివరాలు ఏప్రిల్ 28 లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాలి

**- కేంద్ర ఎన్నికల కమిషన్ డైరెక్టర్ శుభ్ర సక్సేనా**
**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు**







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి అన్ని రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శుభ్ర సక్సేనా మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల నుండి తమ తమ రాష్ట్రాలు, జిల్లాలలో ఇప్పటికే నమోదు అయి గుర్తింపు పొందని రాజకీయ పార్టీలను గుర్తించి వాటి వివరాలను నిర్ణీత నమూనా లో ఏప్రిల్ 28 వరకు అందే విధంగా పంపించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లా నుండి నమోదు అయి గుర్తించబడని పార్టీలు రెండు ఉన్నాయని ఒకటి ప్రపంచ తెలుగు భాష పరిరక్షణ పార్టీ కాగా మరొకటి నవసమాజ్ పార్టీ ఉన్నాయన్నారు. ప్రపంచ తెలుగు భాష పరిరక్షణ పార్టీ చీమన్ గుంట పల్లి చిరునామా నుండి నమోదు అయి ఉందని, నవసమాజ్ పార్టీ బుద్ధారం గోపాల్ పేట చిరునామా నుండి నమోదు అయినట్లు తెలిపారు. వీటి వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి సకాలంలో పంపించడం జరుగుతుందని తెలియజేశారు.సూపరింటెండెంట్ కిషన్,ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘా రెడ్డి మార్నింగ్ వాక్...

**- నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు**
**- అహల్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు.కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారు.కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను ంనాట్టాలని సూచించారు.కిరణం దుకాణ్ దారులతో ముచటించారు.చిరువ్యాపారులతో మాట్లాడారు.నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం నరమేధానికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ

గరిడేపల్లి ఏప్రిల్ 24 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రం లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. గురువారం రోజు జరిగిన ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆద్వార్యములో నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పోలిశెట్టి అంజయ్య, పోకల వెంకటేశ్వర్లు, చిత్తలూరి సోమయ్య, రామినేని కృష్ణయ్య, సుందరి రమేష్, యదవెల్లి సాగర్ రెడ్డి, కాంపట్టి రాజు, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.



# అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**- హత్య కేసును ఛేదించిన షాద్నగర్ పోలీసులు**

షాద్ నగర్ నిజం చెపుతాం ఏప్రిల్ 24 తన అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని ప్రియునితో కలిసి భర్తను హత్య చేసిన భార్య కేసును పోలీసులు చేదించి నిందితులైన చిన్న చిలకమర్రి గ్రామానికి చెందిన మృతుడి భార్య ముద్దనోల్ల ఏ ఎరుకలి మౌనిక, ఆమె ప్రియుడు కందివనం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అశోక్ లను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరూక్ నగర్ మండలం చిన్నచిలకమర్రి గ్రామానికి చెందిన ముద్దునోళ్ల ఏ ఎరుకలి మౌనిక %ఓ/శీ% యాదయ్య ఫిబ్రవరి 24వ తేదీ 2025 సంవత్సరం రోజున పోలీస్ స్టేషన్ కు రాత్రి 8 గంటల సమయంలో వచ్చి ఫిబ్రవరి 19వ తేదీ 2025 రోజున తన భర్త ముద్దనోల్ల యాదయ్య ఉదయం ఆరు గంటలకు నిద్ర లేచి రోజు లాగానే తను పనిచేసే సురేందర్ వద్దకు పాలు పితకడానికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని, ఫోన్ కూడా ఇంటి దగ్గరే పెట్టి వెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసుగా నెం.205/2025%ఖ/ష్ట్ర% కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ ప్రారంభించిన పోలీసులు గత వారం రోజుల క్రితం మౌనిక మరియు అశోక్ షాద్ నగర్ లోని అయ్యప్ప కాలనీలో కిరాయికి ఒక రూమ్ తీసుకొని ఉండగా వారి ఇరువురి పై అనుమానం వచ్చి ఇదే నెల 23వ తేదీ నాడు ఇద్దరినీ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి తమదైన శైలిలో విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇక కేసు జరిగిన విషయాన్ని పరిశీలిస్తే మృతుడు ముద్దనోళ్లఏ ఎరుకలి యాదయ్య కు గత 08 సం.ల క్రితం మహదేవ్ గ్రామము, కొందుర్గ్ మండలం, రంగా రెడ్డి జిల్లా కు చెందిన ఎరుకలి మౌనిక అనే ఆమెతో పెళ్లి అయ్యిందని మృతుడికి ఇద్దరు పిల్లలు కాగా, మృతుడు కూలిపని చేసుకుంటూ, అలా వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇచ్చేవాడు కాదని, సంసారం విషయం లో మృతుడికి అతని భార్య ఎరుకలి మౌనికతో తరుచూ గొడవ జరుగుతుండేదని, అయితే గత 03 సం. ల నుండి ఎరుకలి మౌనిక చిన్న చిల్కమర్రి గ్రామము పక్కన గల రాఘవేంద్ర పత్తి కంపనీ లో పనికి వెళ్తున్నప్పుడు అదే కంపనిలోకి ఆటొలో కూరగాయలు, వంట సామాను తీసుకుని వచ్చే కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ పరిచయం ఏర్పడి ఒకరికొకరు ఫోన్ నెంబర్లు ఇచ్చుకొని మాట్లాడుకునేవారని, అట్టి పరిచయం కాస్త వారి మద్య శారీరక సంబందం ఏర్పడిందని, దీనితో మౌనిక తన భర్త పెట్టె బాదలు అశోక్ తో చెప్పుకొని బాదపడేదని, దానితో విసిగిపోయిన మౌనిక మరియు అశోక్ లు కలిసి వారి అక్రమ సంబందానికి



అడ్డుపడుతున్నాడని మౌనిక తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగిస్తే తాము సుఖ పడవచ్చుని అతన్ని చంపాలని ప్లాన్ వేసుకొని ఒక షికారి కత్తి మరియు పెట్రోల్ ను తనతో పాటు తీసుకొచ్చి తేదీ ఫిబ్రవరి 18వ తేదీ 2025 నాడు సాయంత్రము అందజా 7:00 గంటల సమయములో అశోక్ మృతుడు యాదయ్యని తన బాబాయి యొక్క ఊరు రామాంజపూర్ గ్రామములో దావత్ ఉందని, యాదయ్య మరియు మౌనికలను తన ఆటొ లో ఎక్కించుకొని రాత్రి 11:00 సమయంలో గూడూర్ గ్రామం, పెద్దగట్టు తండా దాటిన తర్వాత రోడ్డు ప్రక్కన ఆటొ ను అపి 300 గజాల దూరంలో, ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి మద్యం తాగించి అతడు మద్యం మత్తులో జారుకోగానే కత్తి తో మృతుడి గొంతు కోసి హత్య చేసి అక్కడే ఒక గుంతలో శవాన్ని పడేసి పెట్రోల్ పోసి కాల్చి వేసి అక్కడి నుండి ఇద్దరు తిరిగి అశోక్ యొక్క ఆటొ లో మౌనికను చిన్న చిల్కమర్రి గ్రామ సమీపంలో వదిలేసి, అక్కడి నుండి అశోక్ తన ఆటొ తీసుకొని వెళ్ళిపోయాడని విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్ నెంబర్. 205/2025, %ఖ/ం 103,238 తీ/ష 3(5) దీచీ% సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు చేదనలో శంషాబాద్ అడిషనల్ డీసీపీ కే. రామ్ కుమార్, షాద్నగర్ ఏసిపి శ్రీ. సిహెచ్. రంగ స్వామి ల ఆధ్వర్యంలో ఇట్టి కేసు ను తేదీ 23.04.2025 రోజు కేసు విచారణాదికారి షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జే. సుశీల మరియు హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్, సిబ్బంది నరేందర్, రాజేశ్, కరుణాకర్ ల సహకారంతో పై నేరస్తులని చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని, ఇట్టి కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారులను అభినందించి వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలియజేశారు.

# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉగ్రదాడిని ఖండిస్తున్నాము

**- జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం**

**మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ట్రెజరర్ శేర్లింగంపల్లి**

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఏప్రిల్ 24 గురువారం ( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ ఆఫీస్ పెట్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం మేము ఈ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉంది ఇలాంటి సమయంలో దేశ ప్రజలంతా సమైక్యంగా నిలబడాలి ముఖ్యంగా ఈ దాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మేము ప్రార్థిస్తున్నాము అలాగే కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. కాశ్మీర్ లో జరిగిన మరణకాండ కు బాధ్యతలను త్వరగా పట్టుకొని అత్యంత కిరాతకంగా శిక్షించాలని మేము మరియు యావత్ భారతదేశం కోరుకుంటుందని అన్నారు షేక్ ఖజా పాషా ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి మెంబర్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు ఇంకెప్పుడు జరగకుండా ఉగ్రవాదులపై




కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ ఉగ్రవాదులకు అండగా ఉన్న పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మేమందరం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము కాశ్మీర్ చూడ్డానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులలొ 26 మంది ప్రాణాలు కోల్పోయారు అంతే కఠినంగా ప్రభుత్వం ఉగ్రవాదులను మట్టు పెట్టాలని కోరుకుంటున్నాము మన దేశ ప్రజలందరూ ఏకం కావాలని ఐకమత్యంగా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో బి. గోపాల్ నాయక్, సయ్యద్ ఇంతియాజ్ షేక్ మక్సుద్ పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను సత్కరించిన గోక గణేష్ రెడ్డి

ఏప్రిల్ 24( నిజం చెపుతాం ): ఏప్రిల్ 21 సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం తాజా మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే జిల్లా



అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పరెషనల్ ప్రోగ్రాం 2024 కు గాను జిల్లా కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు ఈ మేరకు ఢిల్లీలో ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషం అని తెలిపారు. ఈ సందర్భంగా గోక గణేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి మరిన్ని అవార్డులు ఇలాగే అందుకోవాలని అన్నారు. మండల ప్రజల తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నరేంద్రమోదీ గారికి మద్దతుగా ఉందాం

**- పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలను తుదముట్టిందాం**

షాద్ నగర్ ఏప్రిల్ 24( నిజం చెపుతాం)బీజమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రధాడులకు నిరసనగా ఈరోజు షాద్ నగర్ పట్టణంలో హిందూ వాహిని చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొనడం జరిగింది.

షాద్ నగర్ ముఖ్య కూడలిలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మను తగలబెట్టడం జరిగింది.

విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ

మొన్న కాశ్మీర్ లో జరిగిన సంఘటన చాలా బాధాకరం మతం పేరు అడిగి మరి చంపిన ఉగ్రవాదులను శ్రీ నరేంద్రమోదీ గారి నేతృత్వం లో పాకిస్తాన్ కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కులమతాలకు అతీతంగా భారతీయులం ఏకమై




నరేంద్రమోదీ గారికి మద్దతుగా ఉందామన్నారు.

ఉగ్ర దాడి సమయంలో స్థానిక యువకుడు ఉగ్రవాదులను తన శక్తికి మించి అపాలని చూసి ప్రాణాలు వదిలిన యువకుడి సాహసం చాలా గొప్పదని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, హిందూ సంఘాలు, డాక్టర్లు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

# జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి ప్రజలు,పార్టీ శ్రేణులు తరలిరవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు..బట్టు కిషన్ రెడ్డి**

మాడ్గుల ఏప్రిల్ 24 (నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గులలో గురువారం ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళుల అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ..తదుపరి ఎమ్మెల్యే చే వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందనిహౌమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బటు కిషన్ రెడ్డి చెప్పారు. కేంద్రంలోని నరేంద్రమోది సర్కార్ అవలంభిస్తున్న నియంతృత్వ విధానాలతో భారత రాజ్యాంగ విశిష్టత,విలువలు కనుమరుగయ్యే ప్రమాదమున్నందున ఆలిండియా కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్, జై



సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారంహౌ చుట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు,అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.హౌ

# ఉగ్రవాదులను ఉరితీయాలి...


గండిపేట్, ఏప్రిల్ 24 (నిజం చెపుతాం): కాశ్మీర్ లో జరిగినటువంటి ఉగ్రవాది దాడికి నిరసనగా భారతీయ జనతా పార్టీ గోల్కొండ, లంగర్ హౌస్ డివిజన్ల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్కొండ డివిజన్ అధ్యక్షులు గంపల సతీష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాములో జరిగిన ఉగ్రదాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ తీవ్రవాదులకు సరైన గుణపాఠం త్వరలో చెప్పుతోందని చెప్పారు. హిందువుల పై ఉగ్ర దాడి పిరికిపంద చర్య అని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రావు లు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో పహల్గామాలో హిందువులపై దాడి అమానుషమని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చర్యకు ప్రతి చర్య



ఊహించని రీతిలో ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ క్యాండిల్ ర్యాలీలో స్థానికులు, భాజపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రా%శీ%గోపాల్ ని కలిసిన రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 24(నిజం చెపుతాం) గురువారం రోజున తెలంగాణ దివ్యాంగుల పురనవాస అభివృద్ధి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ ని కలవడం జరిగినది నిర్మల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులకు ఉపాధి కొరకు ఎస్బిఐ ఆర్ శక్తిలో పది రోజులు శిక్షణ తీసుకొని దివ్యాంగులు అని తన కాళ్ళపై తను నిలబడి ఉదాహరణకు పెన్షన్ తల్లిదండ్రుల ప్రోత్సకం తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉపాధి చేసుకుంటూ జీవన సాధన కొరకై ఏదైనా బ్యాంకు రుణాలు తీసుకున్న తర్వాత బ్యాంకు ఇచ్చిన ఆదేశాల మేరకు కట్టుబడి ఉండి ప్రతినెల చెల్లించే విధంగా ఉండి ఉదాహరణకు రాజీవ్ వికాస యువ పథకం అందరికీ లబ్ధి పొందే విధంగా సహకరించాలని రీజినల్ మేనేజర్ ని కోరడం జరిగినది ఎస్బిఐ ఆర్ శక్తి ద్వారా ట్రైనింగ్ పొందిన ప్రతి దివ్యాంగులు జిల్లాలోని దివ్యాంగులు అందరు కూడా యువశక్తి స్కీం కింద ఇప్పిస్తానని రీజినల్ మేనేజర్ హామీ ఇవ్వడం జరిగినది ఏ దివ్యాంగుడు కూడా నిరుత్సవ పడకుండా ఏదైనా ఒక ఉపాధి



పొందుతూ ఉండాలని ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఉపాధి చేసుకొని ముందుకు రావాలని కోరడం జరుగుతుంది కొందరు బ్రోకర్స్ మేము రుణాలు ఇప్పిస్తామని కొన్ని డబ్బులు లాక్కొని మాటలు చెబుతూ మిమ్మల్ని మాయ చేసే విధంగా మాటలు చెప్తారు వారిని నమ్మడం సరికాదు దివ్యాంగులు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న తెలిపారు

# ప్రజావాణి నీ సద్వినియోగం చేసుకోండి

**- శుక్రవారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపిన ఎంపీడీఓ**

తలమడుగు ఏప్రిల్ 24(నిజం చెపుతాం ): మండలం లోనీ ప్రజలు తమకు గల సమస్యలను తెలుపుటకు అదే విధంగా గతం లో విన్నవించిన తమ సమస్యలకు పరిష్కారము చూపే దిశగా శుక్రవారం తలమడుగు మండల కేంద్రం లోని స్థానిక రైతు వేదిక లో ప్రజావాణి పబ్లిక్ హీయారింగ్ ను నిర్వహిస్తున్నాట్లు ఎంపీడీఓ శేకర్ తెలిపారు. అర్జీదారులు తమకు గల సందేహాలను సమస్యలను ప్రజావాణి దృష్టి కి తీసుకురావాలని అలాగే సాధ్యమైనంత తొందరగా ఆయా సమస్యలకు పరిష్కారం లభించేల ముందుకు వెళ్లడం జరుగుతుంది అర్జీదారులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకువాలని తెలిపారు

## ఆర్థిక ప్రగతి దిశగా మహిళలు అడుగులు వెయ్యాలి

### - మండల సమాఖ్య సమావేశం లో పాల్గొన్న ఎంపీడీఓ



తలమడుగు ఏప్రిల్ 24( నిజం చెపుతాం ): మహిళలు తాము ఎందులో తక్కువ కాదు అనే సంకల్పం తో ముందుకు సాగాలని ఎంపీడీఓ శేఖర్ అన్నారు. గురువారం వసుంధర మండల సమాఖ్య భావనము లో నిర్వహించిన సమావేశానికి హాజరు అయ్యారు.వారు మాట్లాడుతూ ప్రస్తుతం స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం అన్ని రకాల రాయితీలు ఇవ్వడం అలాగె వివిధ కార్యక్రమలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని ప్రభుత్వానికి సంబందించిన అన్ని స్కీమ్ లలో మహిళా సంఘ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది వారి ఆలోచన అనుగుణంగా వారు అనుకున్న పరిశ్రమ లేదా స్వయం ఉపాధి కి తగినట్లు అవకాశాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏపీఎం శేకర్ మాట్లాడుతూ సంఘం లో గల మహిళలు క్రమం తప్పకుండ సమావేశాలు నిర్వహించుకోవాలని ప్రతి నెల నెల సరైన సమయం లో ఆర్థిక లావాదేవీలు జరుపలని సంఘ అభివృద్ధి కి గ్రామ సంఘాలు సహకరించాలని అలాగే స్వయం సహాయక సంఘాలలో గల మహిళలు తమకు అనువైన ఉపాధి మార్గాలు ఎంచుకొని ముందుకు వెల్లాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల గ్రామ సంఘాల ప్రతినిధులు సీసీ రమేష్ ఆశమ్మ ఆనంద్ రెడ్డి భీంరావ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ సమస్యలకు పరిష్కారం

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 24 (నిజం చెబుతాం ప్రతినిధి) లోకేశ్వరం భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను ఆర్డీఓ, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ దగ్గర అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. భూసమస్యలు, భూ వివాదాలపై రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు



అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారుల నియామకంతో రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు.రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. అనంతరం లోకేశ్వరంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా టెంట్ తప్పకుండా ఉండాలన్నారు. నిరంతరం రైతులకు త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. వరి కొనుగోలుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నిర్ణిత సమయానికి వరి కోనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హోహోఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ మోతీరామ్, ఎంపిడిఓ రమేష్, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, పిఎసిఎస్ ఛైర్మెన్ రత్నాకర్ రావు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభను.. విజయవంతం చేయండి

### -చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...



చర్ల ఏప్రిల్ 24 (నిజం చెపుతాం) చలో వరంగల్ 27వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గురువారం చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు చలో వరంగల్ జై జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు చేశారు వరంగల్ లో 27వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చర్ల మండలం నుండి వందలాదిగా ప్రజలు సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఛలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు మాజీ ఎంపీపీలు కోదండరామయ్య సోయం కృష్ణవేణి పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంభతిని రాంబాబు బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్ మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పోలిన రామచంద్రరావు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు కాకి అనిల్ తోటమల్ల రవి తడికల బుల్లేబ్బాయి సంతపూరి సతీష్ పోలూరి సుజాత కూర సుజాత వేములవాడ కృష్ణ పాగా రాంప్రసాద్ తడికల రమేష్ గాదంశెట్టి కిషోర్ కుకడపు సాయి సృజన్ ఎడ్ల రామదాసు కొంగూరి సోమరాజు తడికల చంద్రశేఖర్ బట్ట కొమరయ్య సిద్ధి సంతోష్ బంటు వేంకటేశ్వరరావు ఆర్ఎంపి రాజు బిక్షం గుమ్మల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి..





### - భూ భారతి అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..
### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

బోనకల్, ఏప్రిల్ 24.నిజం చెపుతాం:బోనకల్ మండల కేంద్రంలోని యస్.ఆర్.గార్డెన్ నందు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఉన్న ధరణి లో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కోత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు,రైతు సంఘాలు,అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కోత్త చట్టం భూ భారతి తీసుకు వచ్చిందన్నారు.. రైతుల భూముల హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు.. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూధార్ కార్డును ప్రభుత్వం ఇవ్వనుందని,దీని ద్వారా ఏ సర్వే నెంబర్ ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తోంది అన్నారు..ధరణి రాకముందు భూములన్నింటిని వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తరువాత వీఆర్వో వ్యవస్థను ప్రభూత్వం తీసివేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ఆర్ డి ఓ, జి నరసింహారావు మాట్లాడుతూధరణి లో అప్పీల్ వ్యవస్థ లేదని,భూ భారతి కింది స్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డివో కు ఉందని తెలిపారు.. భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని,దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు.. గతంలో ఉన్న చట్టానికి ఇప్పటి చట్టానికి పోలికనే లేదని రైతులకు ఎంతో మేలు కలిగించే భూభారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు..ఈ కార్యక్రమంలో ,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, మండల తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎం వి ఓ దామల పుల్లయ్య, ఏపీఎం కట్ట సురేంద్రబాబు, యువజన కాంగ్రెస్ జనప్రియ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పహల్గం కాశ్మీర్ ఉగ్ర ఘటన హృదయాన్ని కలిచివేసింది

### - బీపీ నాయక్



బోనకల్, ఏప్రిల్ 24.నిజం చెపుతాం:పహల్గం కాశ్మీర్ ఉగ్రదాడి ఘటన అందరిని తీవ్రంగా కలిసి వేసింది.బాధితుల ఆక్రోధన, ఆవేదన పదే పదే వెంటాడుతుంది. అమాయకమైన యాత్రిక పౌరులను బలి తీసుకోవడం ముమ్మాటికి సహించరానిది.ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డ సూత్రధారులు పాత్రధారులు ఎవరైనా సరే వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి అంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జాతి మీడియా, జాతీయ మీడియా రెండు కలిసి ఈ అత్యంత ఘోర ఘటనను హిందూ ముస్లింల విభేదాలు అన్నట్లుగా చిత్రీకరించడం అత్యంతమైన హేయమైన చర్య. ఇది ఉగ్రవాదం కంటే కఠినమైన దుశ్చర్య.ఇలాంటి సందర్భాల్లో వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేయండి, రాజకీయాలు మాట్లాడం కూడా సరికాదు. కోవిడ్ సమయం నుండి భారత ఆర్మీ సైన్యంలో దాదాపుగా 1,80,000 మందిని తొలగించడం జరిగిందని తెలిసింది. అగ్నివీర్ తీసుకొచ్చిన కావాల్సిన ఆర్మీ రిక్రూట్మెంట్ జరగలేదు. పహల్గం లాంటి కొండ ప్రాంతాల్లో, ప్రమాదకరమైన పాకిస్తాన్ బోర్డర్లో భారత సైన్యానికి తగ్గించడం సరైన చర్య కాదని నా అభిప్రాయాన్ని పంచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లు ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించాలి. ప్రతీకారం ఒకటే మన లక్ష్యం కాకూడదు, పటిష్టమైన భద్రతను దేశానికి అందించాలి.బాల్ కోట్, పుల్వామా, పహల్గం ఘటనలు ఏ వైఫల్యాల మీద జరుగుతుంది. సమీక్షించాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఇంటిలిజెన్స్, సెక్యూరిటీ ఏజెన్సీ, స్పెషల్ మోనిటరింగ్ సిస్టం లో లోపాలు ఏమున్నాయో కూడా విశ్లేషంచాలని పలు అంశాలను లేవనెత్తారు.

## ముత్యాలమ్మ దేవాలయానికి గొంగడి త్రిష 2 లక్షలు వితరణ



భద్రాచలం ఏప్రిల్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పురుషోత్త పట్న గ్రామంలో గ్రామదేవతల ఆలయాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి 2 లక్షల రూపాయలను వితరణగా ఇవ్వడం జరిగింది. గొంగడి త్రిష తన తాతగారైన కేతిరెడ్డి గురువారెడ్డి పేరు మీద ముత్యాలమ్మ గుడి ఉన్నది కావున వాళ్ల తాత పేరు నిలబడటం కోసం తన తండ్రి గొంగడి రామిరెడ్డి, సహాయంతో తన అన్న గొంగడి వెంకటరామిరెడ్డి చేతుల మీదగా ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా ఊరి పెద్దలకి 2 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది.క్రికెట్ రంగం లో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నా సొంత ఊరు పట్ల తనకు ఉన్న అభిమానానికి పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు.పురప్రముఖులు ఈ సందర్భంగా గొంగడి త్రిష ను,తండ్రి గొంగడిరామిరెడ్డినిఅభినందించారు. పురుషోత్తపట్నంలోని గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో గురువారంసంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సంరక్షణ కార్యక్రమంలో పురుషోత్తపట్నం లోని గుడి కమిటీ సభ్యులుగ్రామ పెద్దలు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని ఖండించిన బీజేపీ భద్రాచలం పట్టణ కమిటీ



భద్రాచలం ఏప్రిల్ 24 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, కాశ్మీర్‌లో టెర్రరిస్టుల జరిపిన ఉగ్రదాడిని ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ దాడిలో 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామ్మోహనరావు, ముక్కెర కోటేశ్వరి, బోడ సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, లక్ష్మణ్, ఘట్టం శ్రీహరి, ఉపేందర్, చెల్లుబోయిన వెంకన్న, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, తలసాని శ్రీనివాస్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## 07 కేజీల గంజాయి పట్టివేత..

### - బజాజ్ పల్సర్ స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్.



భద్రాచలం ఏప్రిల్ 24 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు.ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి గంజాయిని తూకం వేయగా ఏడు కేజీలు ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు.గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ రూ. 3.5 లక్షలు గా ఉంటుందని వారు తెలిపారు.ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

# మంత్రి గారు మా ఊరుని జర గమనించండి అయ్యా

**- బస్సు సౌకర్యం లేక ఇబ్బందుల పాలవుతున్న గ్రామస్తులు**




పాలేరు ఏప్రిల్ 24 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం, సు ద్ధ వాగు తండా గ్రామపంచాయతీ, బస్సు సౌకర్యం లేక, అవస్థలు పడుతున్న గ్రామస్తులు,తిరుమలాయపాలెం మండలంలో ఫస్ట్ పోలింగ్ బూత్ అయిన మా గ్రామం ప్రతి అవసరానికి, సైకిల్ మోటార్ల నుండి, ట్రాక్టర్ల నుండి, ఆటోలో, సైకిల్ లో, నిత్య అవసరాల కోసం వాహనాలను ఉపయోగించుకుంటారు, ఏమి దొరకని వాళ్ళు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ కాకరవాయి గ్రామానికి రావాల్సి వస్తుంది,అనారోగ్యంతో ఉన్న వారు, హాస్పటల్ కి వెళ్లాలంటే, ఆటో కిరాయి కట్టే సోమత లేని, పరిస్థితి మాది, మారుమూల గ్రామంలో పుట్టిన మేము, పిల్లల పై చదువుల కొరకు సిటీకి వెళ్లాలంటే, బస్సు సౌకర్యం లేక మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ రావణా రహదారి మీదకు రావాల్సి వస్తుంది, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముజాహిద్ పురం ఐదవ తరగతి పూర్తి చేసుకుని, ఉన్నత పాఠశాల హై స్కూల్ కి, రావటానికి పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది, ముసలి ముతక వాళ్లు, నిత్య అవసరాల సర్కులాకు, పింఛన్ డబ్బులకు, ఆ గ్రామ ప్రజలు ప్రతి ఒక్క వస్తువులకు కాకరవాయి గ్రామానికి రావాలంటే, ఇబ్బందుల పాలవుతున్నారు,

# తల్లిదండ్రులు లేకపోయినా చదువుల్లో ఫస్ట్...

**- ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన స్నేహితుని కుమార్తె, గౌతమి**
**- 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు**
**- ఎల్లవేళలా తన స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటాం**
**- గౌతమి ముందు ముందు చదువుల్లో రాణించాలి**
**- బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొం**

బోనకల్, ఏప్రిల్ 24, నిజం చెపుతాం :-స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి స్నేహబంధంగా ఉదారతను చాటిన బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు రాదా (లేటు) దంపతుల ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. అయితే సైదులు కుమార్తె చేబ్రోలు గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చదువుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 తారీఖున విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. తన తండ్రి చేబ్రోలు సైదులు గతంలో తాపీ పని చేస్తూ ఉండేవాడు. అయితే కొంత ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2024 మే నెలలో తల్లి చనిపోవడం జరిగింది. ఆ తరువాత భార్య చనిపోయిన తరువాత భర్త సైదులు మనస్థాపం చెంది భార్య చనిపోయిన ఏడు నెలల వ్యవధిలోనే భర్త సైదులు కూడా చనిపోయాడు. ఏడు నెలల వ్యవధిలోని గౌతమి తల్లిదండ్రులను కోల్పోయింది. తల్లి తండ్రి లేని అనాధగా మిగిలిపోయింది. అయినా సరే తల్లి తండ్రి లేకపోయినా పట్టుదలతో బాబాయి పిన్ని మరియు నాయనమ్మ తాతయ్యల ప్రోత్సాహంతో చదువే లక్ష్యంగా పెట్టుకొని చదవాలని సంకల్పంతో ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చేరింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనితో తల్లి తండ్రి లేకపోయినా ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌతమిని కాలేజీ యాజమాన్యం, రావినూతల గ్రామస్తులు అభినందించారు. గౌతమి తండ్రి గతంలో కూలి పని చేసుకుంటూ స్నేహ బంధాన్ని ఎక్కువగా సంపాదించుకున్నాడు. తన తండ్రి స్నేహబంధమే నేడు తన కూతురు గౌతమికి అండగా నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన గౌతమికి తన తండ్రి సైదులు స్నేహితులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం శాలువతో సత్కరించి 30 వేల రూపాయలు చెక్కును గురువారం ఆర్థిక సహాయంగా అందించి ఉదారతను చాటారు. ఈ సందర్భంగా స్నేహితులు, బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ మాట్లాడుతూ... చిన్ననాటి నుంచి కలిసిమెలిసి తమతో పాటు పనిచేసిన చేబ్రోలు సైదులు అకాల మరణాన్ని తన స్నేహబంధం జీర్ణించు కోలేకపోయామని, ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించామని అన్నారు. అందరూ కలిసి తమ స్నేహితుడి కూతురు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించినందుకు 30 వేల రూపాయల చెక్కును ఆర్థిక



సహాయంగా అందించారు.గౌతమి తండ్రి చేబ్రోలు సైదులు తమ ప్రాణ స్నేహితుడని, స్నేహ బంధానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారని అన్నారు. గౌతమి ఇలాగే పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, చనిపోయిన తన తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, ముందు ముందు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, గౌతమి చదువుకు, తన కుటుంబానికి తన తండ్రి సైదులు స్నేహితులుగా మేము ఎల్లవేళలా అండగా ఉంటామని, తనకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో బోనకల్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ హుస్సేన్, చిరునోములా వైస్ ప్రెసిడెంట్ నీలకంఠం రాము, మోదుగు శ్రీనివాసరావు, అవును నాగేశ్వరావు, బానోతు మురళి, తేళ్లూరి రమేష్, బోడ శ్రీనివాస్ (యోగి) ఆంగోతు సైదా, బోడా కృష్ణ , బానోతు సాయి తరుణ్, మూడవత్ శివ సాయి, శ్రీరామ్ మరియు తదితర స్నేహితులు , గౌతమీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ప్రారంభించిన ఎం,పీ,ఆర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 24( నిజం చెపుతాం) కాప్రా లోని ఏళ్ల రెడ్డి గూడ లో బ క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. టర్నింగ్ పాయింట్ క్రికెట్ ఆరిన అకాడమీ శ్రీనివాస్ యాదవ్,రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఏళ్ల రెడ్డి గూడ లో ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన మైదాన ప్రారంభోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్ ,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, సాయికిరణ్ యాదవ్, జి సత్య నారాయణ,టి శ్రీహరి, మనోజ్ కుమార్, సంతోష్ చారి, కొబ్బనూరి నాగరాజు, నాగరాజు యాదవ్, నరేందర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, శివకుమార్,సురేందర్ రెడ్డి, సోమనాథ్, ప్రదీప్, సిద్ధిక్, వినోద్, అహ్మద్, ఈశ్వర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, సుధాకర్ యాదవ్, అల్లాడి కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, ఉప్పల్ అవినాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# -ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం.. చేసుకోవాలి...

**- ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలను పరిశీలించిన.. ఐటీడీఏ పీవో బి రాహుల్..**

చర్ల ఏప్రిల్ 24 (నిజం చెపుతాం) గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, వార్డెన్ లు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు దుమ్ముగూడెం మండలం మరియు చర్ల మండలంలోని ఆశ్రమ పాఠశాలలను, వసతిగృహాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాఠశాలల్లో కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలలోని డార్మెటరీ, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, టాయిలెట్, బాత్రూం ఇతర మౌలిక వసతుల మైనర్, మేజర్ రిపేర్లు పనులు ప్రగతిలో ఉన్నవి నెల రోజులలో పూర్తి కావాలని, ఇంకా పాఠశాలలకు, వసతి గృహాలకు అవసరమయ్యే మౌలిక వసతులకు సంబంధించిన పనుల వివరాలు మరియు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాల్ సంబంధించినవి డి ఈ పరిధిలో ఉన్నవి ఏఈలు ద్వారా ప్రతి పాఠశాలను సందర్శించి ప్రతిపాదనలు తయారుచేసి 15 రోజులలో తనకు సమర్పించాలని అన్నారు. పాఠశాలలను



ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని, పాఠశాలలు తెరవగానే విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు వచ్చేనాటికి ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి ఆర్ఓ ప్లాంట్లు, బోర్లు గాని, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, అదేవిధంగా కరెంటు సమస్య లేకుండా చూడాలని, పాఠశాలల్లో మరియు వసతిగృహాలల్లో మేజర్ రిపేర్లు ఏమైనా ఉంటే సంబంధిత హెచ్ఎం వార్డెన్లు ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి ప్రతిపాదనలు తయారు



చేయించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో, వసతి గృహాలలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నీరు నిల్వ ఉండే చోట ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అలాగే పాఠశాల తరగతి గదులలోని గోడలు మరియు పైన ప్యాచ్ వర్క్ ఉంటే తప్పనిసరిగా చేయించాలని,ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ డిహరీష్. హెచ్ఎం సావిత్రి. ఎఈ. రవి. టీఏ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పాక్ ప్రభుత్వ ఉగ్రదాడులకు దీటైన సమాధానం మరొక సర్జికల్ స్ట్రైక్ మాత్రమే




**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పాల్గవ్ ప్రాంతంలో ఉగ్రవాదుల నరమేధానికి బలైన భారత పౌరుల కొరకు ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీమంతరావు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ అమాయక భారత పౌరుల పైకి విష నాగులు వంటి ఉగ్రవాదులను పంపుతున్న పాకిస్తాన్ కు రోజులు దగ్గరపడ్డాయి. తమ దేశంలో దిగజారిన ఆర్థిక పరిస్థితులు శాంతిభద్రతల సమస్యల నుండి పాకిస్తాన్ ప్రజల దృష్టిని మరల్చే దురుద్దేశంతో ఈ విధమైన దుశ్చర్యలకు పాకిస్తాన్ పాల్పడుతుంది దేశ ప్రజలే తన వసుదైక కుటుంబంగా భావిస్తూ నిరంతరం శ్రమిస్తున్న నరేంద్ర మోడీ గారు కన్నెర్ర చేస్తే పాకిస్తాన్ ప్రపంచ చిత్రపటం నుండి తుడిచిపెట్టుకుపోవడం కాయం పాకిస్తాన్ ను మరొక సర్జికల్ స్ట్రైక్ లాంటి సింధూ జలాల నిలిపివేత వలన ఆ ప్రాంతం ఎడారిగా మారబోతుంది. ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ పీఏకే ను భారత్ స్వాధీనం చేసుకోవాల్సిన సమయం పాకిస్తాన్ ఈ ఉగ్రవాద చర్యల వల్ల నిర్ణయించింది.దేశ ప్రజల కోసం నరేంద్ర మోడీ ఆయన నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులందరం రక్తాన్ని ధారపోయడానికి సిద్ధంగా ఉన్నాము ముష్కరుల దాడిలో ప్రాణాలు వదిలిన నా భారతీయ సోదరుల వారి కుటుంబాలకు అండగా ఉంటాం...

# రక్తదానం ప్రాణదానంతో సమానం...

**- రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి**
**- భద్రచాలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్**

భద్రాచలం ఏప్రిల్ 24 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం అసిస్టెంటు సూపరింటెండెంటు విక్రాంత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం



ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు మరియు పోషకాహారం అందించినారు.అనంతరం ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్.డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉన్నది. 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ సుముఖత వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ డా౹౹ ఎస్.ఎల్.కాంతారావు, తిప్పిన సిద్దులు, డా॥ ఎ.చంద్ర ప్రసాద్, రొటేరియన్ అబ్రహం, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పల్లంటి దేశప్ప, డా॥ వై. భాను ప్రసాద్, జి. భూపతిరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో 70 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...

మేడ్చల్ జిల్లా ప్రజలది / ఉప్పల్ ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)నాచారంలోని పాత గ్రామంలో ఇదివరకు 54 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది ఈ పనులను అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి




వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మరియు కాలనీవాసులు బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

**- 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా,

**- 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్



రెడ్డి , మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇది పెండ్లి ఆహ్వాన పత్రిక కాదు...





**- మన ఇంటి పార్టీ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 ( నిజం చెపుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ,25 ఏళ్ల గులాబీ పండుగ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక పంచిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటిటికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,ప్రతి ఇంటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఉప్పల్ ఎమ్మార్వో టీ.వాణి రెడ్డి**
**- బోర్ వెల్స్ సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు రూ,20వేలు జరిమానా**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 (నిజం చెపుతాం)ఉప్పల్ మండల పరిధిలోని తాసిల్దార్ అనుమతి లేకుండా బోర్ వెయ్యొద్దు,అనుమతి లేకుండా వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి మండల ప్రజలకు తెలిపారు.గురువారం మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని మల్లాపూర్ లోని వెంకటరమణ కాలనీలో అనుమతి లేకుండా బోరు వేస్తున్న బోర్ వెల్స్ ను ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ పి,సామ్సన్ పాల్,జూనియర్ అసిస్టెంట్ పి,వెంకన్నలు సీజ్ చేశారు,అనంతరం రూ,20వేలు జరిమానా వేశారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు,అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు,





# అఖండ హరినామ సప్త 8 వ రోజు నర్సింగ్ రావు పల్లి లో ముగింపు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 24నిజాంసాగర్ మండలంలో నర్సింగపల్లి గ్రామ విలేజిలో అఖండ హరినామ సప్త ఏప్రిల్ 17న ప్రారంభించారు మరియు ఏప్రిల్ 24న అఖండ హరినామ సప్త ముగిస్తు గ్రామ విలేజిలో గోపాల కాల చేస్తూ గల్లి గల్లిలు పల్లకిలో భగవంతుని ఎత్తుకొని ఊరేగింపు తు భక్తితో భజనలు చేస్తూ విట్టాల విఠాలని భగవంతుని భజన సత్కారంతో మరియు మహిళలు కలుశంతో మంగళ హారతులతో పల్లకి ముంగట ఆట పాటలతో భక్తిలో మహిళలు మునిగి తేలినట్టు పాటలు పాడుకుంటూ గొప్ప గా హిందుత్వం గర్వించేలా జైశ్రీరామ్ అంటూ జై సీతామాతంటూ ఘనంగా హనుమాన్ మందిరంలో పూజలు చేసి భక్తిశ్రద్ధలతో కాళ్ళ కీర్తన బొంబాయి మహారాజ్ ముగిస్తున్నానని మరియు మీ సభకు అధ్యక్షులు అశోక్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిందని కొనియాడారు మరియు అన్న మహా ప్రసాదం దాత నారాయణ రెడ్డి గారు మహా ప్రసాదం పెట్టారు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ సుబ్బిరి సాయిలు ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గోగుల పండరి రమేష్ గౌడ్ వీరు అనంతరం మాట్లాడుతూ మన



హిందుత్వం ఏకం కావాలని మొన్న కాశ్మీర్లో జరిగిన ఘటన మన భారతీయులు 26 మంది పుట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు దేశమంతా బాధపడుతుందని ఇప్పటికైనా మన హిందుత్వం ఐక్యమత్యం ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని వీరు చెప్పారు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ యువకులు ఘనంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

# భారత్‌తో ఘర్షణకు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఉవ్విళ్లూరుతున్నారా?

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత, భారత్ ఎలాంటి ప్రతీకార చర్య తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. గతంలో ఉరీ, పుల్వామా దాడుల తర్వాత భారత్ దృఢంగా స్పందించిన విషయం తెలిసిందే. అయినా కూడా, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, భారత్‌తో సైనిక ఘర్షణకు ఎందుకు రిస్క్ తీసుకుంటున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. పాకిస్థాన్‌లో నెలకొన్న తీవ్ర అంతర్గత సంక్షోభం, సైన్యం పట్ల తగ్గుతున్న ప్రజాదరణ నేపథ్యంలో మునీర్ ఈ వ్యూహాన్ని అనుసరిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుతం పాకిస్తాన్ తీవ్ర సంక్షోభంలో ఉంది. ఆర్థిక వ్యవస్థ పతనావస్థలో ఉండగా, బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులలో సాయుధ తిరుగుబాట్లు ప్రభుత్వానికి సవాలు విసురుతున్నాయి. మరోవైపు, పాక్ సైన్యం, ముఖ్యంగా జనరల్ మునీర్ ప్రజాదరణ గణనీయంగా క్షీణించింది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు తర్వాత రాజకీయ విభేదాలు తారాస్థాయికి చేరాయి.

# పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

రాఅల్లాదుర్గం ఏప్రిల్ 24 నిజం చెప్తాం. జమ్ము కాశ్మీర్ లోని పహల్గం సమీపంలో మొన్న జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్యని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా నాయకులు, అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం, క్షమించరాని నేరమని ఈ దాడుల్లో 28 మంది పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దాడికి పాల్పడిన



మతోన్మాద, మత చందస్సా ఉగ్ర సంస్థల్ని భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి దాడులు దేశంలో ఏడాదికి ఒకటి రెండు జరిగేవని. బిజెపి అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల తర్వాత అమాయకులపై ఎక్కడ ఉగ్రదాడులు జరగలేదని ఇది మొదటిసారి కావడం విచారకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని, ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను తగిన శాస్త్రి తప్పదని ప్రతిపక్ష పార్టీలు, దేశం కోసం ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక బిఆర్ఎస్ జెండా







**- మల్లన్న నాయకత్వంలో గులాబీ సైన్యం రామదండులా కదలాలి**
**- చలో వరంగల్ మహాసభను జయప్రదం చేయండి**

కోదాడ రూరల్ న్యూస్, కాపుగల్లు. ఏప్రిల్ 24 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో దొంతగాని అప్పారావు ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి.మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతగాని అప్పారావు ఆధ్వర్యంలో చలో వరంగల్ మహాసభ వాల్ రైటింగ్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల నాటి కలను సాకారం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలో ప్రపంచం దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన కెసిఆర్ పాలన ప్రజారాంజక పాలన అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుగాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి తెలంగాణ అభివృద్ధిని కుంటుపడేసిందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రశ్నించడానికి ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ గారి నాయకత్వంలో ప్రజలు భారీగా తరలి రావాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారికి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల నాయకులు గంటా శ్రీనివాస్ రావు, జమ్మలముడి నారాయణ రావు, బెల్లంకొండ బ్రహ్మం, బాలేబోయిన పాపారావు, జిల్లా బోసుబాబు, అన్నెం అంజి రెడ్డి, అన్నెం వెంకట్ రెడ్డి, జిల్లా జయరాజు, ఉదయ్, జిల్లా బోసు ఓర్స్ గోపి, బెస్త నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ తవ్వకదారులపై చర్యలు తీసుకోవాలనీ తహశీల్దార్ కు వినతి పత్రం...

**- మట్టి అక్రమ తవ్వకదారులపై చర్యలు తీసుకోవాలనీ తహశీల్దార్ కు వినతి పత్రం...- బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.**

మహబూబాబాద్ బ్యూరో ఏప్రిల్ 24.(నిజం న్యూస్)బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా సోలేం వారి కుంట నుండీ అక్రమంగా మట్టితవ్వకాలు నిర్వహిస్తూ కొంతమంది విలేకరుల ముసుగులో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారానికి విలేకరుల కార్డు అడ్డుపెట్టుకొని అధికారులను భయబ్రాంతులకు గురి చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా బెదిరిస్తు వారు ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారనీ బయ్యారం మండల బిజెపి నాయకులు నాయిని శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం సోలం వారి కుంటలో రెవిన్యూ,మైనింగ్,ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండా మట్టి తవ్వాకాలకు ఉపయోగించిన జెసిబి నెంబర్ టిఎస్ 04 ఎఫ్ జీ 9714 నెంబర్ గల వాహనాన్ని దానితో పాటు మట్టి తొలకానికి వినియోగించిన టీఎస్–26–8872 నెంబర్ గల ట్రాక్టర్ ను సీజ్ చేసి మట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బయ్యారం మండల తహశీల్దార్ బి.విజయకు వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం కూడా ఈ మట్టి మాఫియా దారుల ఆగడాలకు దామర చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ఆ గుంతల వల్ల జినక గౌతమ్ అనే 10 వ తరగతి చదువుకునే విద్యార్థి పడి మృతి చెందారని గుర్తు చేశారు.ఒక విద్యార్థి మరణానికి కారణమై, మరోవైపు ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టి





ప్రజల సొత్తును దోచుకుపోయే ఈ అక్రమ మట్టిదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము,ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల నియామకంతో భూసమస్యలకు సత్వర పరిష్కారం

**- నర్సాపూర్. జి భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 24 జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గురువారం నర్సాపూర్. జి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు సులువుగా పరిష్కరించేందుకు వీలుగా నూతన భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా, ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతోమంది అనుభవజ్ఞులైన అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకొని, ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను పరిశీలించిన తర్వాత సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. నూతన భారతి చట్టం అమలుతో తహసీల్దార్ స్థాయిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. అన్ని భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి నిర్ణీత గడువును విధించారని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రాబోతుందని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకై రైతుల పట్టాదారు పాసుపుస్తకం లో వారి భూములకు సంబంధించి వివరాలను మ్యాపింగ్ రూపంలో పొందుపరుస్తారన్నారు.